# 07-03-2019 రాహు-కేతువులు రాశుల మార్పు వివిధ రాశుల వారిపై ప్రభావం

**మేషరాశి :** వారికి మూడవ స్థానంలో రాహువు రావడం వలన సన్నిహిత సహచరుల వల్ల, సహోదరసహోదరీ వర్గం వల్ల ఇబ్బందులు ఏర్పడటం, లేక వారికి ఇబ్బందులు కలగడం, అండగా ఉన్న వ్యక్తులు దూరం కావడం, స్థిరాస్తుల నష్టం సంప్రాప్తించే అవకాశం ఉంది. విదేశీయానసంబంధ విషయాలు మాత్రం లాభిస్తాయి. కేతువు భాగ్యంలోకి మారడం వల్ల అపనిందలు, సాంకేతికపరమైన ఇబ్బందులు, కోర్టు తగాదాలు, వివాదస్పదమైన విషయాలు, అనారోగ్యం, ఆప్తులైన వారికి ఆకస్మిక ఇబ్బందులు సంప్రాప్తిస్తాయి. అదే కోణంలో అవధూతల ఆశీస్సులు లభించే పరిస్థితి గోచరిస్తుంది. గణమన్యుపాశుపత హోమం చేయాలి. ప్రతిరోజు విఘ్నేశ్వరుని ప్రార్థన, పూజ చేయాలి.

**వృషభరాశి :** వారికి రెండవస్థానంలోకి రాహువు మారటం వల్ల కుటుంబపరమైన విషయాలు, ఆర్థికపరమైన విషయాలు, మాటలకు పెడర్థాలు, ధననష్టం, దొంగభయం, విదేశీద్రవ్యం అర్జించడం మొదలగునవి సంప్రాప్తించే అవకాశం ఉంది. అష్టమంలో కేతువు ప్రవేశంచడం వలన ఉపద్రవాలు, వాహనసంబంధమైన ప్రమాదాలు, ఆకస్మిక దుబారా ఖర్చులు, అనారోగ్యం, దీర్ఘకాలిక రోగాలు, ఇబ్బందిపెట్టే అవకాశం ఉంది. శుభకార్యాల విషయంలో ఆటంకాలు, వృత్తిఉద్యోగాలపరంగా పురోగతికి ఆటంకాలు, ఉద్యోగ మార్పిడి, వ్యాపార మార్పిడి సంభవించే అవకాశం ఉంది. గణమన్యుపాశుపత హోమం చేయాలి. ప్రతిరోజు కనకదుర్గాంబాదేవి ప్రార్థన చేయాలి. మంగళవారం, శుక్రవారం అష్టమూలికాతైలంతో రాహుకాల దీపం వెలిగించాలి.

**మిథునరాశి :** వారికి జన్మరాశిలో రాహుగ్రహ సంచారం వల్ల అదృష్టం కలిసొస్తుంది. వృత్తిఉద్యోగాల పరంగా అభివృద్ధి, రాజకీయ అధికారం, ఎలర్జిటిక్ ప్రాబ్లమ్స్, మధుమేహ వ్యాధిపట్ల జాగ్రత్తలు అవసరం. ఆయుర్వేద వైద్యం, హోమియోపతి వైద్యం సానుకూల ఫలితాలనిస్తాయి. దూరప్రాంత విషయాలు, విదేశీయాన సంబంధమైన విషయాలు, విద్యాసంబంధమైన విషయాలు లాభిస్తాయి. సప్తమస్థానంలోకి ప్రవేశించిన కేతుగ్రహ కారణంగా అపనిందలు వచ్చే అవకాశం ఉంది. అయితే అవి తీవ్రమైన ప్రభావం చూపించవు. ప్రజాసంబంధాలు మెరుగుదలలో అదృష్టం, దైవానుగ్రహం కలిసివస్తుంది. భార్య ఆరోగ్యం విషయంలోనూ, స్త్రీలకు సంబంధించిన ఆరోగ్యం విషయంలోనూ, వృద్ధులైన వారి ఆరోగ్యం విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ అవసరం. గణమన్యుపాశుపత హోమం చేయించాలి. మహాగణపతి హోమం చేయాలి. ఈ రెండు హోమాలు చేయడం చెప్పదగినటువంటి సూచన.

**కర్కాటకరాశి :** వారికి వ్యయంలోకి మారిన రాహువు వల్ల అగ్నిప్రమాదాల వల్ల, ఇతరత్రా విషయాల వల్ల ఆస్తినష్టం, దాచుకున్న డబ్బులు వృథాగా ఖర్చుపెట్టాల్సి రావడం, దూరప్రాంతంలో ఉన్న రక్తసంబంధీకుల గురించి దిగులు, వైవాహికసంబంధమైన విషయాలలో చికాకులు, దగ్గరిదాకా వచ్చి దూరంగా వెళ్ళిపోతున్న సంబంధాలు, అవకాశాలు, ఎంతడబ్బులచ్చినా చేతిలో రూపాయి నిలవకపోవడం ఇలాంటివి సంభవించే అవకాశం ఉంది. షష్ఠమంలో ఉన్న కేతువు వల్ల రుణబాధ, చిత్రవిచిత్రమైన అనారోగ్యాలు, స్థిరాస్తుల కలుసుబాటు, పోటీపరీక్షలలో విజయం, అధికారప్రాప్తి, ఉద్యోగప్రాప్తి సంప్రాప్తించే అవకాశం ఉంది. గణమన్యుపాశుపత హోమం చేయించాలి.

**సింహరాశి :** వారికి ఏకాదశంలో ప్రవేశించిన రాహువు వల్ల ఆకస్మిక ధనప్రాప్తి,

అదృష్టప్రాప్తి, పదవీ ప్రాప్తి, వృత్తిఉద్యోగాలలో ప్రమోషన్లు, విదేశీయాన సంబంధమైన అన్ని విషయాలలో కలుసుబాటు, పిల్లల విషయంలో అభివృద్ధి సంప్రాప్తించే అవకాశం ఉంది. రాహుకాలంలో అష్టమూలికా తైలంతో అమ్మవారికి దీపారాధన చేయాలి. పంచమస్థానంలో ఉన్న కేతువు వల్ల ఆలోచించిన విధానాలు తలక్రిందులవ్వడం, నమ్మినవాళ్ళు మోసం చేయడం, సంతానసంబంధమైన విషయాలలో మన:కేశము, మానసిక అశాంతి, గర్భస్థ శిశు సంరంక్షణకు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. అబార్షన్లు కాకుండా అత్యంత జాగ్రత్తలు అవసరం. గణమన్యుపాశుపత హెూమం చేయించాలి.

**కన్యారాశి :** వారికి దశమస్థానంలో ప్రవేశించిన రాహుగ్రహం వల్ల వృత్తిఉద్యోగాల పరంగా, వ్యాపారపరంగా నూతన అవకాశాలు కలిసివస్తాయి. పోయింది అనుకున్న సొమ్ము తిరిగి వస్తుంది. అధికారం కలిగిన ఉన్న ఉద్యోగం వస్తుంది. ప్రస్తుతం ఉన్న ఉద్యోగంలో స్థాయి, ప్రాధాన్యత పెరుగుతుంది. దగ్గరివాళ్ళు లేక స్నేహితులు లేక దూరపు బంధువులు ఎవరైనా కాలం చేయటం, వాళ్ళ అంతిమయాత్ర నిమిత్తం స్మశానంలో అడుగుపెట్టడం జరుగుతుంది. చతుర్థస్థానంలో ప్రవేశించిన కేతువు వల్ల సెల్ఫ్ డ్రైవింగ్‌లో ఇబ్బందులు కొన్ని కారణాల వల్ల వాహనం మార్పు చేయడం, వాహనానికి పెద్ద స్థాయిలో రిపేర్లు, పొలాలు లేక స్థలాలు ఆక్రమణకు గురికావడం, అనుకున్నచోట బోరింగ్ ఫలించక పోవడం, సెల్ఫ్ డ్రైవింగ్ వల్ల ఇబ్బందులు, విద్యాసంబంధమైన విషయాలలో అన్యాయం జరగటం, ప్రతిష్ఠాత్మకమైన పోటీ పరీక్షలకు చిన్న చిన్న ఇబ్బందులు ఎదురు కావడం మొదలగునవి సంభవించే అవకాశం ఉంది. గణమన్యు పాశుపత హెూమం చేయాలి.

**తులారాశి :** వారికి భాగ్యస్థానంలో రాహువు ప్రవేశించడం వల్ల పెద్దవాళ్ళ ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు అత్యంత అవసరం. ప్రతిష్ఠ దెబ్బతినే అవకాశం ఉంది. వృత్తిఉద్యోగాల పరంగా వెనుకంజ, సంబంధం లేని విషయంలో అప్రతిష్ఠ, పొదుపు చేసిన డబ్బు ఖర్చు కావడం, స్థిరాస్తులు అమ్మాల్సిన పరిస్థితి రావడం, విదేశాలలో ఉన్న సొంతవాళ్ళు అష్టకష్టాలు పడటం, వాళ్ళను ఆదుకోవలసిన పరిస్థితి రావటం, శుభకార్యాల విషయంలో అపశృతులు, విభేదాలు సంప్రాప్తించే అవకాశం ఉంది. మూడవ స్థానంలో ఉన్న కేతుగ్రహ ప్రభావం చేత అండదండగా నిలిచేవాళ్ళు అందుబాటులో లేకపోవడం, వాళ్ళు కష్టాలపాలు కావడం, ఆత్మీయులు దూరం కావడం, విరోధం కావడం, వచ్చిన అవకాశాలు చేజారిపోవటం, ధైర్యం సన్నగిల్లటం, వృత్తిఉద్యోగాలలో మార్పు, ట్రాన్స్‌ఫర్ కావడం మొదలైనవి సంభవించే అవకాశం ఉంది. దోషపరిహారార్థం గణమన్యు పాశుపత హెూమం చేయించండి. లింగతోభద్రమండలి కూటమి వేయాలి.

**వృశ్చికరాశి :** వారికి అష్టమంలో ఉన్న రాహుగ్రహ కారణం చేత ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు, స్త్రీల ఆరోగ్యం విషయంలో మరిన్నీ జాగ్రత్తలు, స్పెక్యులేషన్‌లో నష్టపోవటం, ఫైనాన్స్ వ్యాపారంలో నష్టపోవటం, రాజకీయపరమైన విరోధాలు పెరగటం, విద్యాపరంగా, వృత్తిఉద్యోగాలపరంగా ఆటంకాలు, పిల్లలపరంగా సమస్యలు, లాభించే విదేశీయాన ప్రయాణం ఆగిపోవటం మొదలైనవి సంభవించే అవకాశం ఉంది. ద్వితీయంలో ప్రవేశించిన కేతుగ్రహం వల్ల ఆర్థికనష్టం, వృత్తిఉద్యోగాలపరంగా వ్యతిరేకమైన వాతావరణం, మీ మాటల వల్ల విరోధాలు సంభవించడం, మీ మాటలకు పెడార్థాలు రావడం, ఖర్చుపెట్టిన ధనం సద్వినియోగం కాకపోవడం మొదలైనవి సంభవించే అవకాశం ఉంది. గణమన్యు పాశుపత హెూమం లింగతోభద్రమండలి సహితంగా చేయాలి.

**ధనుస్సురాశి :** వారికి సప్తమంలో రాహువు ప్రవేశించిన కారణంచేత వివాహ సంబంధమైన విషయంలో అనుకూలమైన పరిణామాలు ఏర్పడతాయి. వృత్తిఉద్యోగాలలో ఉన్న భార్యకు అన్నివిధాలుగా కలిసివస్తుంది. రాజకీయరంగంలో ఉన్నవారికి అధికారిప్రాప్తి. ఆడపిల్లలు స్పెక్యులేషన్ వ్యాపారాలు, గనుల వ్యాపారాలు బాగుంటాయి. కంటి సైట్ పెరుగుతుంది. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు అవసరం. స్త్రీ సౌఖ్యానికి భంగం

కలుగు తుంది. జన్మరాశిలో ఉన్న కేతుగ్రహ ప్రభావం వల్ల ఆరోగ్యపరమైన విషయాలు ఇబ్బంది పెడతాయి. నరదిష్టికి, బంధుఘోషకు, మంత్రప్రయోగాలకు గురి అయ్యే అవకాశం ఉంది. యాంగ్జైటీన్యూరోసిస్, డిప్రెషన్ ఇబ్బందిపెట్టే అవకాశముంది. మంత్రానుష్ఠానం ఫలిస్తుంది. యోగ, మెడిటేషన్ లాభిస్తాయి. గణమన్యు పాశుపత హోమం చేయాలి.

**మకరరాశి :**వారికి షష్ఠమస్థానంలో ప్రవేశించిన రాహుగ్రహ కారణం చేత శత్రువుల మీద ఆధిపత్యాన్ని సాధించగలుగుతారు. శత్రుపీడ సగం విరగడవుతుంది. అప్పులు తీరుతాయి. ఆర్థికపరిస్థితి బాగుంటుంది. మేనమామ వారి బంధువులతో విభేదాలు ఏర్పడే అవకాశం ఉంది. తల్లి ఆరోగ్యం గురించి ప్రత్యేక శ్రద్ధ అవసరం. తరుచుగా ఆసుపత్రికి వెళ్ళాల్సి రావడం, శరీరానికి దెబ్బలు, శత్రువులతో తగాదాలు సంప్రాప్తిస్తాయి. తగాదాలలో మీదే పైచేయి అవుతుంది. వ్యయంలోకి ప్రవేశించిన కేతుగ్రహ కారణం చేత విదేశీయాన సంబంధమైన విషయాలు, దూరప్రాంత విషయాలు ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా కానీ ఇబ్బందిపెడతాయి. శుభకార్యాలు ఓ పట్టాన కుదరవు. పెళ్ళిళ్ళవిషయంలో తీవ్రమైన జాప్యం, అడుగడుగున ఆటంకాలు సంప్రాప్తిస్తాయి. పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు, విశేషమైన దానధర్మాలు చేస్తారు. క్రానిక్ పేషంట్లు జాగ్రత్త వహించాలి. గణమన్యుపాశు పత హోమం చేయాలి లింగతోభద్రమండలి సహితంగా.

**కుంభరాశి :** వారికి పంచమస్థానంలో ప్రవేశించిన రాహుగ్రహ కారణం చేత ఎలర్జిటిక్ ప్రాబ్లమ్స్ ఎక్కువవుతాయి. గ్యాస్ట్రిక్ ప్రాబ్లమ్స్ ఎక్కువవుతాయి. సంతానం విషయంలో జాగ్రత్తలు అవసరం. వాళ్ళ ప్రవర్తన మీద దృష్టి కేంద్రీకరించాలి. గర్భస్థశిశువుల విషయంలో జాగ్రత్తలు చాలా అవసరం. ఎందుకంటే సంతానస్థానమైన పంచమస్థానంలో రాహువు ఉన్నాడు కనుక. పుత్రసంతాన ప్రాప్తి, ఆలోచనా విధానం ఫలించుట, ఎంతోకాలంగా ఉన్న కోరికలు తీరుట, విద్యాసంబంధమైన విషయాలు, జ్ఞాపకశక్తికి సంబంధించిన అంశాలు ఇబ్బందిపెడతాయి. స్త్రీ సంతాన విషయంలోనూ, పురుష సంతానం విషయం లోనూ సమస్యలు ఎదురయ్యే అవకాశముంది. రియల్ఎస్టేట్ వ్యాపారంలో విశేషమైన అనుకూల ఫలితాలు సంప్రాప్తించవచ్చు. ఏకాదశంలో ఉన్న కేతుగ్రహ కారణంచేత ఆధ్యాత్మికచింతన, దానధర్మాలు దివ్యపురుషులు, ఆధ్యాత్మికవేత్తల సందర్శన, ఆధ్యాత్మిక జ్యోతిష్యశాస్త్రవేత్తలతో సన్నిహిత సంబంధాలు ఏర్పడే అవకాశం ఉంది. జ్యేష్ఠకుమారుడు, లేక జ్యేష్ఠకుమార్తె, జ్యేష్ఠ సోదరి లేక జ్యేష్ఠ సోదరుడు వీళ్ళ విషయంలో అన్నివిధాలుగా జాగ్రత్తలు అవసరం. డాక్టర్ సలహా లేకుండా మందులు వాడటం వలన ఇబ్బందులు పడతారు. గణమన్యు పాశుపత హోమం చేయాలి లింగతోభద్రమండలి సహితంగా.

**మీనరాశి :** వారికి చతుర్థస్థానమైన మిథునంలోకి రాహువు ప్రవేశించడం వల్ల నూతనమైన వాహనం కొనుగోలు చేయవద్దు. అత్యవసరంగా కొనుగోలు చేయవలసిన పరిస్థితి ఏర్పడితే స్నఫ్‌కలర్ వాహనాన్ని కొనండి. విద్యాసంబంధమైన విషయాలలోనూ, వైద్యవిద్య, దానికి సంబంధించిన పరీక్షలు, ఐఐటి, సివిల్ సర్వీస్‌లు, ప్రభుత్వఉద్యోగము, పోటీపరీక్షలు మొదలైన వాటిల్లో స్వల్ప ఆటంకాలు ఎదురైనా విజయవంతమైన ఫలితాలు వస్తాయి. మెరిట్ మార్కులు సాధించవలసిన చోట సాధారణమైన మార్కులతోనే సరిపెట్టుకో వలసిన పరిస్థితి కొంతమంది విషయంలో ఏర్పడుతుంది. రైల్వే, డిఫెన్స్ సర్వీస్‌లు, బ్యాంక్ ఉద్యోగాలకు, పోలీస్ ఉద్యోగాలకు, విదేశీఉద్యోగాలు, చదువులు మొదలైనవి అనుకూలి స్తాయి. మోకాళ్ళ నొప్పుల విషయంలో నిర్లక్ష్యం చేయకండి, హెయిర్‌ఫాల్ అయ్యే అవకాశ ముంది జాగ్రత్త వహించండి. కేతువు దశమంలో ప్రవేశించిన కారణం చేత ఆయుర్వేదం, వనమూలికలు, పూజాద్రవ్యాలు, పక్షుల వ్యాపారం, పౌల్ట్రీరంగం, చిత్రవిచిత్రమైన వ్యాపారాలు, రచనలు లాభిస్తాయి. వృత్తిఉద్యోగాలపరంగా బదిలీవేటు, వృత్తిఉద్యోగాలపరంగా గడ్డుస్థితి, ఇతరులు చేసిన దానికి మీరు సంజాయిషి ఇచ్చుకోవలసి రావడం మొదలైన సంఘటనలు జరిగే అవకాశం ఉంది. లింగతోమభద్రమండలి సహితంగా గణమన్యుపాశుపత హోమం చేయించండి.